**ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ**
**కార్పొరేట్ కార్యాలయం :: విజయవాడ**

నుండి
చీఫ్ జనరల్ మేనేజర్/ ఆర్ఏసి ,
ఎ.పి.సి.పి.డి.సి.ఎల్
విజయవాడ – 520 008

వరకు
శ్రీ వి. శ్రీనివాస రావు,
రాష్ట్ర కార్యదర్శి,
కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్),
ఆంధ్ర ప్రదేశ్ కమిటీ,
ఇం.నెం. 27-30-9, ఆకులవారి వీధి,
గవర్నర్ పేట, విజయవాడ - 520 002.

**లేఖ సంఖ్య: సి.జి.యమ్./ఆర్ఏసి/ సి.పి.డి.సి.ఎల్ / విజయవాడ/F. 76/డి. నెం. 354/24, ది.18-01-24**

**అయ్యా!**

**విషయం:-** ఎ.పి.సి.పి.డి.సి.ఎల్- ఆర్.ఏ.సి.- ఆర్థిక సం. **2024-25**నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు మీ అభ్యంతరాలు/ సలహాలకు ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ సమాధానములు – పొందుపరచుట

**సూచిక:-** శ్రీ వి. శ్రీనివాస రావు, విజయవాడ వారి లేఖ తేది: 11-12-2023

***

ఆర్థిక సం. 2024-25 నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు శ్రీ సి. వి. మోహన్ రావు, రేపల్లె వారు పంపిన అభ్యంతరాలు మరియు సలహాలు పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచతమైనది.

**<u>అభ్యంతరములు మరియు సమాధానములు</u> :**

రానున్న ఆర్థిక సంవత్సరానికి ఏఆర్ఆర్అను అలాగే ఐదు సంవత్సరాలకు సంబంధించిన మల్టీ ఇయర్ టారిఫ్ ప్రపోజల్సును ఎ.పి.ఈ.ఆర్.సి దినపత్రికల్లో ప్రచురించి వాటిపై పబ్లిక్ హియరింగు తేదీలు నిర్ణయించింది. పబ్లిక్ హియరింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేస్తామని ప్రకటించారు.

పబ్లిక్ హియరింగు కరోనా సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఇప్పుడు సంపూర్ణంగా సాధారణ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రతి డిస్కం ప్రధాన కార్యాలయంలోనూ అలాగే అక్కడి ప్రధాన నగరంలోనూ అంటే రాష్ట్రంలో ఆరు చోట్ల భౌతికంగా ఒక్కో రోజు చొప్పున నిర్వహించాలని ఎ.పి.ఈ.ఆర్.సి.ని కోరుతున్నాను. లేదా కనీసం పాతపద్ధతిలో డిస్కాం ప్రధాన కేంద్రాలలో నిర్వహించాలి.

**సమాధానం: ఈ అంశం గౌరవ కమిషన్ వారి పరిధిలోనిది**

మల్టీ ఇయర్ టారిఫ్ 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి 2028-29 వరకు ప్రతిపాదించారు. నిజానికి ఎంవైటికి స్థూలంగా లోబడి ప్రతి ఏటా ఏఆర్ఆర్ సమర్పించాలి. కానీ ఈ సంవత్సరం ఏకకాలంలో రెండింటినీ చర్చించడం సబబు కాదు. కాబట్టి తొలుత ఎంవైటీపై పబ్లిక్ హియరింగ్ నిర్వహించి తదనంతరం ఏఆర్ఆర్ పై పబ్లిక్ హియరింగ్ ను నిర్వహించడం అవసరం. ఆ రీత్యా పబ్లిక్ హియరింగ్ తేదీలను విడదీసి రీ షెడ్యూల్ చేయాలని కోరుతున్నారు.

పై అంశాలను పరిశీలించి సానుకూల నిర్ణయాలు చేయగలరని కోరుతున్నాను.

సమాధానము: రెగ్యులేషన్ నెం. 4 ఆఫ్ 2005 ప్రకారం పంపిణీ వ్యాపారమునకు ఆదాయ ఆవశ్యకత మరియు టారిఫ్ లను నియంత్రణ కాలవ్యవధి మొత్తమునకు సమర్పించవలెను. అందువలన వార్షిక ప్రాతిపదికన సమర్పించవలెనను అభ్యంతరదారుని వాదన సమంజసం కాదు. పంపిణీ మరియు రిటైల్ సరఫరా ఎ. ఆర్. ఆర్. లపై విడిగా బహిరంగ విచారణ నిర్వహించుట వలన ఒకే అభ్యంతరదారు రెండు ఎ. ఆర్. ఆర్. లపై అభిప్రాయాలు/సూచనలు/అభ్యంతరములు వ్యక్తం చేయాలనుకున్నప్పుడు రెండు సార్లు కమీషన్ ముందు హాజరు కావలసియుండును. దీని వలన సమయం వృదా అవుతుంది. అందువలన బహిరంగ విచారణ తేదీలను విడదీసి రీ షెడ్యూల్ చేయవలెనని అభ్యంతరదారుని సూచన సమర్థనీయం కాదు

గౌరవ కమిషన్ వారు ఆ. సం, 2024-25 యొక్క ఎ. ఆర్. ఆర్ ప్రతిపాదనలపై బహిరంగ విచారణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్., విశాఖపట్టణం నుండి తేది. **29.01.2024 , 30.01.2024** మరియు **31.01.2024** వరకు **10.30AM** నుండి **1.00PM** వరకు మరియు **2.00PM** నుండి **4.30PM** వరకు జరుగుతాయి. జిల్లా కేంద్రాలలో లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ /ఆపరేషన్ మరియు ఇతర ఎగ్జిక్యూటివ్/డివిజనల్ ఇంజనీర్ /ఆపరేషన్ కార్యాలయములో ఈ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కలుగజేయబడినది. కావున మీరు పైన తెలిపిన తేదీలలో ఏదేని పైన తెలిపిన కార్యాలయములనందు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మీయొక్క సలహాలు/ అభ్యంతరములను తెలుపగలరు.

తమ విధేయులు

చీఫ్ జనరల్ మేనేజర్/ఆర్ఏసి
ఎ.పి.సి.పి.డి.సి.ఎల్, విజయవాడ

గౌరవ సెక్రటరీ / ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ / హైదరాబాదు వారికి నకలు సమర్పించడమైనది.